క్లుప్తంగా

ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామికి విశేష పూజలు



విశేషాలంకరణలో ద్రౌపది సమేత ధర్మరాజులు స్వామివారు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం యడమవారిపల్లె 73వ మహాభారత ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం శ్రీద్రౌపది సమేత దర్మరాజుల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి దర్శనం కల్పించారు. మహా భారత ఉత్సవాల్లో భాగంగా పగటి పూట హరికథ కార్యక్రమంలో పాండవ జననంను హరిదాసు గీతావాణి ఆలపించారు. ఉభయదాతలుగా శ్రీనివాసులు, రామకృష్ణ వ్యవహరించారు. అలాగే శ్రీ ద్రౌపదిదేవి ధర్మరాజుల స్వామి అన్నదానం సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా చిల్లీస్ వార్షికోత్సవ సంబరాలు



చిల్లీస్ రెస్టారెంట్‌లో సంబరాలు

తిరుపతి కల్చరల్: చిల్లీస్ 15వ వార్షికోత్సవ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్డులోని మెయిన్ బ్రాంచ్‌ల్లో మొదటిగా కేక్ కట్ చసి చిల్లీస్ అండ్ రెస్టారెంట్, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు అంజి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లీస్ అంజి చేతుల మీదుగా 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగర ప్రజలకు రూ.15కే ఒక చికెన్ బిర్యానీ అందజేశారు. సుమారు 500 మంది ప్రజలు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్లీస్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ సిబ్బంది, శ్రేయోబిలాషులు, స్నేహితులు పాల్గొన్నారు.

డాక్టర్ కవితకు పీహెచ్‌డీ



తిరుపతి తుడా: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ యూనివర్సిటీలో కార్డియో వాస్కులర్ అండ్ థొరాసిక్ సర్జరీ విభాగంలో పరిశోధక విద్యార్థి డాక్టర్ ఎస్.కవితకు పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ శాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. వనజాక్షమ్మ పర్యవేక్షణలో ఆమె పరిశోధన పత్రాలను విజయవంతంగా సమర్పించారు.

భయబ్రాంతులకు గురైన రోగులు

తిరుపతి తుడా: చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నాని తనపై దాడి జరిగిందంటూ స్విమ్స్ అత్యవసర విభాగానికి చేరుకున్నారు. ఆయన స్విమ్స్ చేరుకోవడంతో ఆ పార్టీ నాయకులు వందలాదిగా చేరుకున్నారు. పదుల సంఖ్యలో వాహనాలతో ఆస్పత్రి ప్రాంగణం నిండిపోయింది. టీడీపీ కార్యకర్తలు నాయకులు హల్చల్ చేయడంతో రోగులు భయబ్రాంతులకు గురయ్యారు. అత్యవసర విభాగంలోకి ఇతరులు ఎవరికీ ప్రవేశం ఉండదు. నానిని పరామర్శించేందుకు పదుల సంఖ్యలో అత్యవసర విభాగంలోకి చొరబడ్డారు. ఎమర్జెన్సీ విభాగంలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న రోగులకు అందించే వైద్య సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. స్విమ్స్ ప్రాంగణంలో రోగుల సహాయకులు సేద తీరుతుంటారు. టీడీపీ మూకలు వందలాదిగా అక్కడ హల్చల్ చేయడంతో రోగుల సహాయకులు ఆసుపత్రి లోపలికి పరుగులు పెట్టారు. టీడీపీ నేతల హంగామాతో వైద్యులు సైతం ఇబ్బందులు పడ్డారు.

18 నుంచి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు ఈవో ఎస్వీ నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 18న అంకురార్పణ, 19న ధ్వజారోహణం, 23న గరుడ సేవ, 24న కల్యాణోత్సవం, గజవాహన సేవ, 25న వసంతోత్సవం, రాత్రి రథోత్సవం, 26న రాత్రి పల్లకీసేవ, 27న పార్వేట ఉత్సవం, సాయంత్రం ధ్వజావరోహణం, 28వ తేదీన చివరగా శాంతి అభిషేకం, అనంతరం రాత్రి ఏకాంత సేవలో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

పూర్తిగా ధ్వంసమైన ఇంటి లోపలి భాగం



దహనమైన రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి ఇల్లు



పక్కా పథకం ప్రకారమే విధ్వంసం

- మధ్యాహ్నం నుంచి రామిరెడ్డిపల్లి పోలింగ్ బూత్ వద్ద టీడీపీ నాయకుల దౌర్జన్యాలు
- పోలింగ్ ముగిశాక సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డిని అంతం చేసేందుకు పన్నాగం
- పోలింగ్ బూత్ వద్ద వైఎస్‌ఆర్ సీపీ వర్గీయులపై దాడి వందలాది మంది టీడీపీ గూండాల దాడి
- ఆపై సర్పంచ్ ఇంటిని ధ్వంసం చేసేందుకు వందలాదిగా వెళ్లిన టీడీపీ శ్రేణులు
- ధ్వంసాన్ని అడ్డుకోవడానికి వెళ్లిన వైఎస్ ఆర్ సీపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో దాడులు
- 2వేల మందితో ఘటన స్థలానికి చేరుకున్న పులివర్తి నాని
- సర్పంచ్ ఇంటిపై దాడి చేసి విలువైన బంగారం, వెండి, పత్రాలు, నగదు, ల్యాప్‌టాప్‌లు చోరీ
- ఆపై ఇంటికి నిప్పంటించిన రౌడీమూకలు
- భయం గుప్పెట్లో చంద్రగిరివాసులు



నిలువ నీడ లేక చెట్టు కిందనే కూర్చుని ఉన్న సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి

చంద్రగిరి: సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోలింగ్ నమోదు కావడంతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిలో ఓటమి గుబులు మొదలైంది. దీంతో నియోజవర్గ వ్యాప్తంగా విధ్వంసం సృష్టించడానికి పథకాన్ని రచించాడు. ఈ నేపథ్యంలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగిసిన తర్వాత టీడీపీ శ్రేణులతో పాటు దిగుమతి చేసుకున్న వేలాది మంది రౌడీలను నియోజకవర్గ వ్యాప్తంగా పంపినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మండల పరిధిలోని రామిరెడ్డి పల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. ముందస్తు పథకం ప్రకారం రాళ్లు, కర్రలు, మారణాయుధాలతో వేలాది మంది గుర్తు తెలియని వ్యక్తులు కూచువారిపల్లిలో మకాం వేశారని వైఎస్‌ఆర్ సీపీ వర్గీయులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోకి వెళ్లగానే తమపై రాళ్లు, కర్రలు, మారణాయుధాలతో దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. ఈ దాడిలో వైఎస్‌ఆర్ సీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున గాయాలయ్యాయి.

నాని కనుసన్నల్లోనే...

రామిరెడ్డిపల్లి ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడానికి పులివర్తి నానినే ప్రధాన కారణమని తెలుస్తోంది. రామిరెడ్డిపల్లిలోని ఇరువర్గాల ఘర్షణ అనంతరం పులివర్తి నాని కూచువారిపల్లికి చేరుకున్నారు. ఆయన వచ్చిన నిమిషాల్లో 2వేల మందికిపైగా ఇతర ప్రాంతాలకు చెందిన రౌడీలు వందకు పైగా వాహనాల్లో గ్రామానికి చేరుకున్నట్లు ప్రజలు చెబుతున్నారు. సాక్షాత్తు పోలీసుల ఎదుటే సర్పంచ్ ఇంటిపై దాడి చేయాలంటూ ఆదేశాలు ఇవ్వడంతో ఇంటిని ధ్వంసం చేసినట్లు బాధితులు తెలిపారు. ఇంటి కిటికీలను ధ్వంసం చేసి ఇంట్లోని విలువైన బంగారు ఆభరణాలు, వెండి, నగదు, 25 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలతోపాటు ల్యాప్‌టాప్ ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. అనంతరం పెట్రోల్ పోసి ఇంటికి నిప్పంటించడంతో ఇల్లు పూర్తిగా దహనమైంది.

పోలీసుల ప్రేక్షక పాత్ర

రామిరెడ్డిపల్లిలో టీడీపీ మారణహోమానికి యత్నించనున్నట్లు ఇంటలిజెన్స్ రిపోర్టు వెళ్లినప్పటికీ పోలీసులు ఆలస్యంగా గ్రామంలోకి వచ్చినట్లు వైఎస్‌ఆర్ సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో పోలీసుల ఎదుటే ఇంటిని దహనం చేయాలంటూ పులివర్తి నాని ఆదేశాలు జారీ చేసినప్పటికీ అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహించారంటూ బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు.

నిలువ నీడలేక చెట్టు కిందే....

పులివర్తి నాని అనుచరులు సృష్టించిన బీభత్సానికి ఇల్లు పూర్తిగా మంటల్లో కాలిపోవడంతో రామిరెడ్డి పల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి నిలువ నీడ కూడా కోల్పోయాడు. సోమవారం రాత్రి నుండి మంగళవారం రాత్రి వరకు కూడా రామిరెడ్డిపల్లిలోని చెట్టు కింద తన భార్య, కుమారులతో కలసి ఉంటున్నాడు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైఎస్ ఆర్ సీపీ శ్రేణులు అక్కడకు చేరుకుని ఆయన్ను పరామర్శిస్తున్నారు. రామిరెడ్డిపల్లివాసులు సర్పంచ్ కుటుంబాన్ని అక్కున చేర్చుకుని, వారికి అండగా నిలిచారు. ఒక సర్పంచ్‌గా ఉన్న వ్యక్తికే ఇలా జరిగితే ఇక సామాన్యుడి పరిస్థితి ఎలా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సమయంలో మంగళవారం కూచువారిపల్లికి చేరుకున్న పులివర్తి నాని భార్య పులివర్తి సుధా, గ్రామంలోకి సర్పంచ్ వస్తే చంపకుండా వదిలిపెట్టమంటూ హెచ్చరించినట్లు బాధితులు వాపోయారు. ఉద్దేశపూర్వకంగానే కార్యకర్తల ముసుగులో రౌడీలను తీసుకొచ్చి, హత్య చేసేందుకు కుట్రపన్నారని వారు ఆరోపిస్తున్నారు.

పక్కా పథకం ప్రకారం

నియోకవర్గవ్యాప్తం వైఎస్‌ఆర్ సీపీ నాయకులే లక్ష్యంగా చేస్తూ అరాచకాలను సృష్టించేందుకు పులివర్తి నాని సోమవారం పక్కా ప్రణాళికను రచించినట్లు ఆరోపిస్తున్నారు. ఇందుకు తిరుపతి, చిత్తూరు, వేలూరు, ఇతర ప్రాంతాల నుండి వేలాది మంది రౌడీలను నాని నియోజకవర్గానికి రప్పించుకున్నారంటూ బాధితులు చెబుతున్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఓటమి భయంతో అరాచకం సృష్టించి, ఆ నెపాన్ని వైఎస్‌ఆర్ సీపీపై నెట్టాలనే ఇలా దాడులకు పూనుకున్నారని తెలుస్తోంది. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇంటితోపాటు కారు, ద్విచక్ర వాహనాలను దహనం చేసి, ప్రజాస్వామ్యంలో భయానక వాతావరణం సృష్టించారంటున్నారు. ఈ ఘటనలతో చంద్రగిరిలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, ఈ అరాచక శక్తులపై చర్యలు తీసుకుని, శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



గ్రామంలో బందోబస్తు నిర్వహిస్తున్న ప్రత్యేక బలగాలు



తగలబడిన ఇంటి బయట కూర్చుని ఉన్న కొటాల చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు



టీడీపీ మూకల దాడిలో దహనమవుతున్న ఇల్లు

గంగమ్మకు వేడుకగా పుట్టింటి సారె



శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర చాటింపు సందర్భంగా అమ్మవారికి అభిషేకంలో హారతి పడుతున్న అర్చకుడు



గంగమ్మ తల్లి పుట్టిల్లు అవిలాల నుంచి సారెను తీసుకొస్తున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ అర్చకులు, సిబ్బంది, కైకాల కులస్తులు

అతిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి అవిలాల నుంచి మంగళవారం రాత్రి సాంప్రదాయ పుట్టింటి సారె వేడుకగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీతాతయ్యగుంట గంగమ్మకు తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. తిరుపతి గంగజాతర ముందు వారం అమ్మవారి పుట్టినిల్లు అయిన అవిలాలలో జాతర చాటింపు చేసి గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జాతర వేడుకలను జరుపుకుంటారు. చివరి రోజు అవిలాలలోని అమ్మవారి పుట్టింటి సారె నడిపే పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి ఇంటి నుంచి ఆడపడుచుకు సాంప్రదాయ బద్ధంగా అందించే పుట్టింటి సారెను అవిలాల పొలిమేరలో వెలసిన గంగమ్మ గుడి వద్దకు మేళ తాళాల మధ్య కోలాహలంగా తీసుకొచ్చారు. అమ్మవారి సారెను అందుకునేందుకు శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఈఓ కె.మమత, సిబ్బంది, జాతరలో వంశ పారంపర్యంగా కీలక పాత్ర పోషిస్తున్న కైకాల వంశీయులు అవిలాల పొలిమేరలోని గంగమ్మ గుడికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టింటి వారి నుంచి అమ్మవారికి సారెను అందుకొని ఊరేగింపుగా శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. సారెను గంగమ్మ గుడి అధికారులు, కైకాల వంశస్తులు స్వీకరించి ఊరేగింపుగా తిరుపతి తాతయ్యగుంట ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి సారెతో అలంకరించి పూజలు నిర్వహించారు. తర్వాత సాంప్రదాయబద్ధంగా కైకాల కులస్తులు బేరివీధికి చేరుకుని చాటింపు పూజ చేపట్టారు. అనంతరం నాటి నగర సరిహద్దులలో అష్ట బంధనం చేసి జాతర మొదలయ్యేందహో అంటూ చాటింపు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు మురళీస్వామి, కైకాల కులస్తులు, అవిలాల గ్రామ పెద్దలు పెద్దిరెడ్డి, సురేష్, లోకేష్, చెంగ్రాయులు, వెంకటేష్ పిళ్లై తనూజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



అమ్మవారికి అభిషేకంలో అలంకరణ



పొంగళ్లతో భక్తులు



అభిషేకాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు



అమ్మవారి అభిషేకం పసుపు పంపిణీ

తిరుపతిలో 63.32 శాతం ఓటింగ్

- ఉదయం 6:30 గంటలకే పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు
- మొత్తం ఓట్లర్లు 3,02503
- పోలైన ఓట్లు1,91,557
- అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు

తిరుపతి తుడా: 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు క్యూ కట్టారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అరగంట ముందే పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ఓటర్లు పోటెత్తారు. ఓటర్లతో పోలింగ్ ప్రాంగణాలు నిండిపోయాయి. తిరుపతి నియోజకవర్గ పరిధిలో మహిళలు 1,52,622 మంది, పురుషులు 1,49,846, ఇతరులు 35 మంది ఉండగా మొత్తం 3,02,503 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నా రు. ఇందులో 1,91,557 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. 97,559 మంది మహిళలు, 93,994 మంది పురుషులు, నలుగురు ఇతరులు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 63.32శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. ఉమ్మడి జిల్లాలో అతి స్వల్పంగా ఓటైన నియోజకవర్గంగా ప్రతిసారి తిరుపతి నమోదు అవుతుండడం విశేషం. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు తీసుకున్న చర్యలు ఫలించడంలేదు. గతంతో పోల్చుకుంటే స్వల్పంగా ఓటింగ్ శాతం పెరిగింది. మరింతగా పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారులు భావించారు.

స్వల్ప ఉద్రిక్తతలు

తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగర ఓటర్లు ఉత్సాహాన్ని చూపారు. ఉదయం 6:30 గంటలకే ఓటు వేసేందుకు తరలి వచ్చారు. ఈ క్రమంలో కూటమి నేతలు పలు ప్రాంతాల్లో వివాదాలకు తెరలేపారు. శివజ్యోతి నగర్, కొర్లగుంట, ఖాదీ కాలనీ, కపిలతీర్థం రోడ్, జీవకోన, ఆటోనగర్ ప్రాంతాల్లో చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు వైఎస్ఆర్ సీపీ నాయకులు సంపూర్ణ సహకారం అందించారు. కూటమి నేతలు అక్కడక్కడా రెచ్చగొట్టేందుకు చేసిన ప్రయత్నాన్ని వైఎస్‌ఆర్ సీపీ నాయకులు సమన్వయంతో ఎదుర్కొన్నారు. తమకు ఓటింగ్ శాతం తగ్గే పోలింగ్ స్టేషన్లలో గొడవలు సృష్టించి, వాటిని బూచిగా చూపించి రీపోలింగ్కు డిమాండ్ చేసేందుకు కూటమి నేతలు కుట్రపన్నారని భావించిన అధికార పార్టీ నాయకులు అత్యంత సున్నితంగా వ్యవహరించారు.

క్లుప్తంగా

ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామికి విశేష పూజలు



విశేషాలంకరణలో ద్రౌపది సమేత ధర్మరాజులు స్వామివారు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం యడమవారిపల్లె 73వ మహాభారత ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం శ్రీద్రౌపది సమేత దర్మరాజుల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి దర్శనం కల్పించారు. మహా భారత ఉత్సవాల్లో భాగంగా పగటి పూట హరికథ కార్యక్రమంలో పాండవ జననంను హరిదాసు గీతావాణి ఆలపించారు. ఉభయదాతలుగా శ్రీనివాసులు, రామకృష్ణ వ్యవహరించారు. అలాగే శ్రీ ద్రౌపదిదేవి ధర్మరాజుల స్వామి అన్నదానం సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా చిల్లీస్ వార్షికోత్సవ సంబరాలు



చిల్లీస్ రెస్టారెంట్‌లో సంబరాలు

తిరుపతి కల్చరల్: చిల్లీస్ 15వ వార్షికోత్సవ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్డులోని మెయిన్ బ్రాంచ్‌ల్లో మొదటిగా కేక్ కట్ చసి చిల్లీస్ అండ్ రెస్టారెంట్, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు అంజి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లీస్ అంజి చేతుల మీదుగా 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగర ప్రజలకు రూ.15కే ఒక చికెన్ బిర్యానీ అందజేశారు. సుమారు 500 మంది ప్రజలు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్లీస్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ సిబ్బంది, శ్రేయోబిలాషులు, స్నేహితులు పాల్గొన్నారు.

డాక్టర్ కవితకు పీహెచ్‌డీ



తిరుపతి తుడా: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ యూనివర్సిటీలో కార్డియో వాస్కులర్ అండ్ థొరాసిక్ సర్జరీ విభాగంలో పరిశోధక విద్యార్థి డాక్టర్ ఎస్.కవితకు పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ శాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. వనజాక్షమ్మ పర్యవేక్షణలో ఆమె పరిశోధన పత్రాలను విజయవంతంగా సమర్పించారు.

భయభ్రాంతులకు గురైన రోగులు

తిరుపతి తుడా: చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నాని తనపై దాడి జరిగిందంటూ స్విమ్స్ అత్యవసర విభాగానికి చేరుకున్నారు. ఆయన స్విమ్స్ చేరుకోవడంతో ఆ పార్టీ నాయకులు వందలాదిగా చేరుకున్నారు. పదుల సంఖ్యలో వాహనాలతో ఆస్పత్రి ప్రాంగణం నిండిపోయింది. టీడీపీ కార్యకర్తలు నాయకులు హల్చల్ చేయడంతో రోగులు భయభ్రాంతులకు గురయ్యారు. అత్యవసర విభాగంలోకి ఇతరులు ఎవరికీ ప్రవేశం ఉండదు. నానిని పరామర్శించేందుకు పదుల సంఖ్యలో అత్యవసర విభాగంలోకి చొరబడ్డారు. ఎమర్జెన్సీ విభాగంలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న రోగులకు అందించే వైద్య సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. స్విమ్స్ ప్రాంగణంలో రోగుల సహాయకులు సేద తీరుతుంటారు. టీడీపీ మూకలు వందలాదిగా అక్కడ హల్చల్ చేయడంతో రోగుల సహాయకులు ఆసుపత్రి లోపలికి పరుగులు పెట్టారు. టీడీపీ నేతల హంగామాతో వైద్యులు సైతం ఇబ్బందులు పడ్డారు.

18 నుంచి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు ఈవో ఎస్వీ నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 18న అంకురార్పణ, 19న ధ్వజారోహణం, 23న గరుడ సేవ, 24న కల్యాణోత్సవం, గజవాహన సేవ, 25న వసంతోత్సవం, రాత్రి రథోత్సవం, 26న రాత్రి పల్లకీసేవ, 27న పార్వేట ఉత్సవం, సాయంత్రం ధ్వజావరోహణం, 28వ తేదీన చివరగా శాంతి అభిషేకం, అనంతరం రాత్రి ఏకాంత సేవలో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

పూర్తిగా ధ్వంసమైన ఇంటి లోపలి భాగం



దహనమైన రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి ఇల్లు



పక్కా పథకం ప్రకారమే విధ్వంసం

- మధ్యాహ్నం నుంచి రామిరెడ్డిపల్లి పోలింగ్ బూత్ వద్ద టీడీపీ నాయకుల దౌర్జన్యాలు
- పోలింగ్ ముగిశాక సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డిని అంతం చేసేందుకు పన్నాగం
- పోలింగ్ బూత్ వద్ద వైఎస్ఆర్ సీపీ వర్గీయులపై దాడి వందలాది మంది టీడీపీ గూండాల దాడి
- ఆపై సర్పంచ్ ఇంటిని ధ్వంసం చేసేందుకు వందలాదిగా వెళ్లిన టీడీపీ శ్రేణులు
- ధ్వంసాన్ని అడ్డుకోవడానికి వెళ్లిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో దాడులు
- 2వేల మందితో ఘటన స్థలానికి చేరుకున్న పులివర్తి నాని
- సర్పంచ్ ఇంటిపై దాడి చేసి విలువైన బంగారం, వెండి, పత్రాలు, నగదు, ల్యాప్‌టాప్‌లు చోరీ
- ఆపై ఇంటికి నిప్పంటించిన రౌడీమూకలు
- భయం గుప్పెట్లో చంద్రగిరివాసులు

చంద్రగిరి: సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోలింగ్ నమోదు కావడంతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిలో ఓటమి గుబులు మొదలైంది. దీంతో నియోజవర్గ వ్యాప్తంగా విధ్వంసం సృష్టించడానికి పథకాన్ని రచించాడు. ఈ నేపథ్యంలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగిసిన తర్వాత టీడీపీ శ్రేణులతో పాటు దిగుమతి చేసుకున్న వేలాది మంది రౌడీలను నియోజకవర్గ వ్యాప్తంగా పంపినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. ముందస్తు పథకం ప్రకారం రాళ్లు, కర్రలు, మారణాయుధాలతో వేలాది మంది గుర్తు తెలియని వ్యక్తులు కూచువారిపల్లిలో మకాం వేశారని వైఎస్ఆర్ సీపీ వర్గీయులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోకి వెళ్లగానే తమపై రాళ్లు, కర్రలు, మారణాయుధాలతో దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. ఈ దాడిలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున గాయాలయ్యాయి.

నాని కనుసన్నల్లోనే...

రామిరెడ్డిపల్లి ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడానికి పులివర్తి నానినే ప్రధాన కారణమని తెలుస్తోంది. రామిరెడ్డిపల్లిలోని ఇరువర్గాల ఘర్షణ అనంతరం పులివర్తి నాని కూచువారిపల్లికి చేరుకున్నారు. ఆయన వచ్చిన నిమిషాల్లో 2వేల మందికిపైగా ఇతర ప్రాంతాలకు చెందిన రౌడీలు వందకు పైగా వాహనాల్లో గ్రామానికి చేరుకున్నట్లు ప్రజలు చెబుతున్నారు. సాక్షాత్తు పోలీసుల ఎదుటే సర్పంచ్ ఇంటిపై దాడి చేయాలంటూ ఆదేశాలు ఇవ్వడంతో ఇంటిని ధ్వంసం చేసినట్లు బాధితులు తెలిపారు. ఇంటి కిటికీలను ధ్వంసం చేసి ఇంట్లోని విలువైన బంగారు ఆభరణాలు, వెండి, నగదు, 25 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలతోపాటు ల్యాప్‌టాప్ ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. అనంతరం పెట్రోల్ పోసి ఇంటికి నిప్పటించడంతో ఇల్లు పూర్తిగా దహనమైంది.

పోలీసుల ప్రేక్షక పాత్ర

రామిరెడ్డిపల్లిలో టీడీపీ మారణహోమానికి యత్నించనున్నట్లు ఇంటలిజెన్స్ రిపోర్టు వెళ్లినప్పటికీ పోలీసులు ఆలస్యంగా గ్రామంలోకి వచ్చినట్లు వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో పోలీసుల ఎదుటే ఇంటిని దహనం చేయాలంటూ పులివర్తి నాని ఆదేశాలు జారీ చేసినప్పటికీ అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహించారంటూ బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు.

నిలువ నీడలేక చెట్టు కిందే....

పులివర్తి నాని అనుచరులు సృష్టించిన బీభత్సానికి ఇల్లు పూర్తిగా మంటల్లో కాలిపోవడంతో రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి నిలువ నీడ కూడా కోల్పోయాడు. సోమవారం రాత్రి నుండి మంగళవారం రాత్రి వరకు కూడా రామిరెడ్డిపల్లిలోని చెట్టు కింద తన భార్య, కుమారులతో కలసి ఉంటున్నాడు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సీపీ శ్రేణులు అక్కడకు చేరుకుని ఆయన్ను పరామర్శిస్తున్నారు. రామిరెడ్డిపల్లివాసులు సర్పంచ్ కుటుంబాన్ని అక్కున చేర్చుకుని, వారికి అండగా నిలిచారు. ఒక సర్పంచ్‌గా ఉన్న వ్యక్తికే ఇలా జరిగితే ఇక సామాన్యుడి పరిస్థితి ఎలా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సమయంలో మంగళవారం కూచువారిపల్లికి చేరుకున్న పులివర్తి నాని భార్య పులివర్తి సుధా, గ్రామంలోకి సర్పంచ్ వస్తే చంపకుండా వదిలిపెట్టమంటూ హెచ్చరించినట్లు బాధితులు వాపోయారు. ఉద్దేశపూర్వకంగానే కార్యకర్తల ముసుగులో రౌడీలను తీసుకొచ్చి, హత్య చేసేందుకు కుట్రపన్నారని వారు ఆరోపిస్తున్నారు.



నిలువ నీడ లేక చెట్టు కిందనే కూర్చుని ఉన్న సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి

పక్కా పథకం ప్రకారం

నియోకవర్గవ్యాప్తం వైఎస్ఆర్ సీపీ నాయకులే లక్ష్యంగా చేస్తూ అరాచకాలను సృష్టించేందుకు పులివర్తి నాని సోమవారం పక్కా ప్రణాళికను రచించినట్లు ఆరోపిస్తున్నారు. ఇందుకు తిరుపతి, చిత్తూరు, వేలూరు, ఇతర ప్రాంతాల నుండి వేలాది మంది రౌడీలను నాని నియోజకవర్గానికి రప్పించుకున్నారంటూ బాధితులు చెబుతున్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఓటమి భయంతో అరాచకం సృష్టించి, ఆ నెపాన్ని వైఎస్ఆర్ సీపీపై నెట్టాలనే ఇలా దాడులకు పూనుకున్నారని తెలుస్తోంది. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇంటితోపాటు కారు, ద్విచక్ర వాహనాలను దహనం చేసి, ప్రజాస్వామ్యంలో భయానక వాతావరణం సృష్టించారంటున్నారు. ఈ ఘటనలతో చంద్రగిరిలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, ఈ అరాచక శక్తులపై చర్యలు తీసుకుని, శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



గ్రామంలో బందోబస్తు నిర్వహిస్తున్న ప్రత్యేక బలగాలు



తగలబడిన ఇంటి బయట కూర్చుని ఉన్న కొటాల చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు



టీడీపీ మూకల దాడిలో దహనమవుతున్న ఇల్లు

గంగమ్మకు వేడుకగా పుట్టింటి సారె



శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర చాటింపు సందర్భంగా అమ్మవారికి అభిషేకంలో హారతి పడుతున్న అర్చకుడు



గంగమ్మ తల్లి పుట్టిల్లు అవిలాల నుంచి సారెను తీసుకొస్తున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ అర్చకులు, సిబ్బంది, కైకాల కులస్తులు

అతిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి అవిలాల నుంచి మంగళవారం రాత్రి సాంప్రదాయ పుట్టింటి సారె వేడుకగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీతాతయ్యగుంట గంగమ్మకు తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. తిరుపతి గంగజాతర ముందు వారం అమ్మవారి పుట్టినిల్లు అయిన అవిలాలలో జాతర చాటింపు చేసి గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జాతర వేడుకలను జరుపుకుంటారు. చివరి రోజు అవిలాలలోని అమ్మవారి పుట్టింటి సారె నడిపే పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి ఇంటి నుంచి ఆడపడుచుకు సాంప్రదాయ బద్ధంగా అందించే పుట్టింటి సారెను అవిలాల పొలిమేరలో వెలసిన గంగమ్మ గుడి వద్దకు మేళతాళాల మధ్య కోలాహలంగా తీసుకొచ్చారు. అమ్మవారి సారెను అందుకునేందుకు శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఈఓ కె.మమత, సిబ్బంది, జాతరలో వంశపారంపర్యంగా కీలక పాత్ర పోషిస్తున్న కైకాల వంశీయులు అవిలాల పొలిమేరలోని గంగమ్మ గుడికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టింటి వారి నుంచి అమ్మవారికి సారెను అందుకుని ఊరేగింపుగా శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. సారెను గంగమ్మ గుడి అధికారులు, కైకాల వంశస్తులు స్వీకరించి ఊరేగింపుగా తిరుపతి తాతయ్యగుంట ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి సారెతో అలంకరించి పూజలు నిర్వహించారు. తర్వాత సాంప్రదాయబద్ధంగా కైకాల కులస్తులు బేరివీధికి చేరుకుని చాటింపు పూజ చేపట్టారు. అనంతరం నాటి నగర సరిహద్దులలో అష్ట బంధనం చేసి జాతర మొదలయ్యేందహో అంటూ చాటింపు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు మురళీస్వామి, కైకాల కులస్తులు, అవిలాల గ్రామ పెద్దలు పెద్దిరెడ్డి, సురేష్, లోకేష్, చెంగ్రాయులు, వెంకటేష్ పిళ్లై తనూజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



అమ్మవారికి అభిషేకంలో అలంకరణ



పొంగళ్లతో భక్తులు



అభిషేకాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు



అమ్మవారి అభిషేకం పసుపు పంపిణీ

తిరుపతిలో 63.32 శాతం ఓటింగ్

- ఉదయం 6:30 గంటలకే పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు
- మొత్తం ఓట్లర్లు 3,02503
- పోలైన ఓట్లు1,91,557
- అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు

తిరుపతి తుడా: 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు క్యూ కట్టారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అరగంట ముందే పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ఓటర్లు పోటెత్తారు. ఓటర్లతో పోలింగ్ ప్రాంగణాలు నిండిపోయాయి. తిరుపతి నియోజకవర్గ పరిధిలో మహిళలు 1,52,622 మంది, పురుషులు 1,49,846, ఇతరులు 35 మంది ఉండగా మొత్తం 3,02,503 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఇందులో 1,91,557 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. 97,559 మంది మహిళలు, 93,994 మంది పురుషులు, నలుగురు ఇతరులు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 63.32శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. ఉమ్మడి జిల్లాలో అతి స్వల్పంగా ఓటైన నియోజకవర్గంగా ప్రతిసారి తిరుపతి నమోదు అవుతుండడం విశేషం. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు తీసుకున్న చర్యలు ఫలించడంలేదు. గతంతో పోల్చుకుంటే స్వల్పంగా ఓటింగ్ శాతం పెరిగింది. మరింతగా పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారులు భావించారు.

స్వల్ప ఉద్రిక్తతలు

తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగర ఓటర్లు ఉత్సాహాన్ని చూపారు. ఉదయం 6:30 గంటలకే ఓటు వేసేందుకు తరలి వచ్చారు. ఈ క్రమంలో కూటమి నేతలు పలు ప్రాంతాల్లో వివాదాలకు తెరలేపారు. శివజ్యోతి నగర్, కొర్లగుంట, ఖాదీ కాలనీ, కపిలతీర్థం రోడ్, జీవకోన, ఆటోనగర్ ప్రాంతాల్లో చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు వైఎస్ఆర్ సీపీ నాయకులు సంపూర్ణ సహకారం అందించారు. కూటమి నేతలు అక్కడక్కడా రెచ్చగొట్టేందుకు చేసిన ప్రయత్నాన్ని వైఎస్ఆర్ సీపీ నాయకులు సమన్వయంతో ఎదుర్కొన్నారు. తమకు ఓటింగ్ శాతం తగ్గే పోలింగ్ స్టేషన్లలో గొడవలు సృష్టించి, వాటిని బూచిగా చూపించి రీపోలింగ్కు డిమాండ్ చేసేందుకు కూటమి నేతలు కుట్రపన్నారని భావించిన అధికార పార్టీ నాయకులు అత్యంత సున్నితంగా వ్యవహరించారు.